


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శుక్రవారం, 19 జూలై 2024





# కార్యకర్తలకు అండగా నిలబడే సత్కార్యం... క్రియాశీలక సభ్యత్వ నమోదు


**✻ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు**

శతఘ్ని న్యూస్: కార్యకర్తలకు కష్టం వస్తే అండగా నిలబడే గొప్ప సత్కార్యం క్రియాశీలక సభ్యత్వ నమోదు అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు గారు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్ ప్రశాసన్ నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రమాద బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడారు. కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా ఓ రక్షణ కవచం లాంటిదని, మొదటి ఏడాది 2021లో లక్ష సభ్యత్వం నమోదు అయితే, 2022లో 3లక్షల 50 వేలకి చేరిందని, గత ఏడాది రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సభ్యత్వం 6.47 లక్షలకు చేరిందంటే పార్టీకి సామాన్యులు ఎంత దగ్గరవుతున్నారో అర్థం అవుతోందని అన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న నాలుగో విడత సభ్యత్వ నమోదులో జనసైనికులు, వీర మహిళలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల సామాన్యుల్లో ఉన్న అనుకూలతను పార్టీకి దగ్గర చేర్చేలా ఈ సభ్యత్వ నమోదు ఉపయోగపడాలని చెప్పారు. ఇప్పటి వరకూ ప్రమాదవశాత్తూ 344 మంది కార్యకర్తలు మరణిస్తే ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందించి వారి కుటుంబాలను ఆదుకోగలిగామని, 439 మంది ప్రమాదాల్లో గాయాల బారిన పడితే, వారి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం బీమా రియంబర్సుమెంటు డబ్బులను అందించగలిగామని అన్నారు. పార్టీ కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా చేయించడం అనేది దేశంలోనే మొట్టమొదటిగా జనసేన పార్టీ చేసిన గొప్ప కార్యమని చెప్పారు. ఆపద కాలంలో కార్యకర్తలకు అన్ని తానై నిలిచిన పార్టీ జనసేన అని సామాన్యులు సైతం అర్థం చేసుకుని సభ్యత్వ నమోదులో పాలు పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు సభ్యత్వ నమోదులో ప్రజల్లోకి వెళ్లి మరింత ఉత్సాహంగా పని చేయాలని పునరుద్ఘాటించారు.

**✻ రూ.5 లక్ష చొప్పున బీమా చెక్కులను అందజేసిన కె. నాగబాబు**

జెండా మోసిన కార్యకర్తల కుటుంబాలకు జనసేన పార్టీ అండగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలోని పార్టీ క్రియాశీలక సభ్యులు నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గానికి చెందిన శ్రీ పాశం గోపి, కోదాడ నియోజక వర్గానికి చెందిన శ్రీ ఏపూరి రమేష్, మునుగోడు నియోజక వర్గానికి చెందిన శ్రీ సంగెం చంద్రశేఖర్, వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన శ్రీ కొమ్ము రంజిత్, ఖమ్మం జిల్లా పాలేరుకు చెందిన శ్రీ బాణోతు సక్రం ఇటీవలి కాలంలో వేర్వేరు ప్రమాదాల్లో మరణించారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు చేతుల మీదుగా రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను గురువారం హైదరాబాద్ ప్రశాసన్ నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు. అదే విధంగా బోథ్ నియోజక వర్గానికి చెందిన శ్రీ తక్కలపల్లి విక్రమ్, చొప్పదండి నియోజక వర్గానికి చెందిన శ్రీ రామగిరి శ్రీనివాస్, పాలకుర్తి నియోజక వర్గానికి చెందిన శ్రీ గట్ల సతీష్, సత్తుపల్లి నియోజక వర్గానికి చెందిన శ్రీ కువ్వారపు భరత్ కుమార్, అశ్వారావుపేట నియోజక వర్గానికి చెందిన శ్రీ ఎంకుర్తి రాము ప్రమాదాలలో గాయాల పాలయ్యారు. వీరందరికీ మెడి క్లెయిమ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి శ్రీ నేమూరి శంకర్ గౌడ్, జనసేన నాయకులు శ్రీ సాగర్ (ఆర్.కె. నాయుడు), శ్రీ రాధారం రాజలింగం, శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, శ్రీ ఎన్. దామోదర్, శ్రీమతి శిరీష, శ్రీమతి కావ్య, శ్రీ సురేష్ రెడ్డి, శ్రీ రవీందర్ రెడ్డి, శ్రీ రాజేష్, క్రియా వాలంటీర్ శ్రీ కోట్ల గోవర్ధన్, శ్రీ టీ. నవీన్, శ్రీ పర్నె శివా రెడ్డి, శ్రీ వంగా మధు, శ్రీ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 19 జూలై 2024




# జనసేన క్రియాశీలక సభ్యత్వం... ఓ ఎమోషన్



* కార్యకర్తల క్షేమమే ధ్యేయంగా కార్యక్రమం
* క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాల్లో ధైర్యం, భరోసా నింపగలిగాం
* ఈ ప్రక్రియలో ప్రజల్ని సైతం భాగస్వాముల్ని చేయాలి
* పవన్ కళ్యాణ్ నిస్వార్థ పోరాటాన్ని ప్రజలు ఆదరించారు
* జన సైనికులను, వీర మహిళలను ఇబ్బందిపెట్టినవారిని విడిచిపెట్టం
* కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
* ప్రతి కార్యకర్తకీ పార్టీ అండగా నిలుస్తుంది
* విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నాలుగో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఒక భావోద్వేగంతో కూడుకున్న అంశం. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా స్వీకరించి కష్టకాలంలో వారికి అండగా నిలవాలన్న మహోన్నత లక్ష్యంతో జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మూడేళ్ల క్రితం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్తలో ధైర్యం, భరోసా నింపగలిగాం. అటు జనసైనికులు, వీర మహిళలు సైతం ఈ అద్భుత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అది ఈ రోజున పెద్ద దిక్కు కోల్పోయిన 344 కుటుంబాలకు అండగా నిలిచేలా చేసింద'ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. జన సైనికులు, వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమ ఆవశ్యకతను ప్రజలకు వివరించి వారిని కూడా ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నాలుగో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడకు చెందిన జన సైనికుడు శ్రీ వటాల హరిప్రసాద్, శ్రీమతి నాగమణి దంపతులకు తొలి సభ్యత్వాన్ని అందచేశారు. శ్రీ రాజగిరి సోమేశ్వర రావు, శ్రీ కమళ్ళ సోమనాథంలకు సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ "కార్యకర్తల కోసం భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఆపత్కాలంలో వారి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు, ధైర్యం నింపేందుకు వారిని గౌరవించుకోవాలన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వం. కోవిడ్ కష్టకాలంలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం మొదటి ఏడాది లక్ష, రెండో ఏడాది మూడున్నర లక్షలు, గత ఏడాది 6.47 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయి. ఈ ఏడాది 10 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పెట్టుకున్నాం. గడచిన మూడేళ్లలో రూ. 20 కోట్లు పరిహారంగా ఆయా కుటుంబాలకు అందచేశాం. గత మూడేళ్లుగా విజయవాడలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. ఆ ఆనవాయితీని కొనసాగించేందుకే తెనాలి కంటే ముందు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వచ్చాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల సభ్యత్వాలు నమోదు చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

*** ప్రభుత్వానికీ... ప్రజలకీ మధ్య వారధులుగా నిలవాలి**

గత పదేళ్లుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన కష్టార్జితంతో పార్టీని నడిపిస్తున్నారు. అందుకే గత ఆరేళ్లుగా మనం చేస్తున్న పోరాటాలను ప్రజలు కూడా ఆదరించారు. ఇప్పుడు మనం ప్రభుత్వంలో ఉన్నాం. జన సైనికులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలబడాలి. ప్రజా సమస్యలపై అవగాహన తెచ్చుకోవాలి. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరించడంలో పాలుపంచుకోవాలి. పది మందికీ ఉపయోగపడే విధంగా ఆదర్శవంతంగా నిలబడాలి. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. అయినప్పటికీ గత నెల రోజుల పాలనలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అండగా నిలబడుతుంది. కూటమి ప్రభుత్వం, జనసేన భవిష్యత్తులో మరింత బలంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టనుంది. ఆ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలి. ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. జనసేన పార్టీ ఎంతో మంది సామాన్యులు ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్తోంది. ఇప్పటం సభ సమయంలో నరసరావుపేట ప్రాంతానికి చెందిన ఒక తాపీ మేస్త్రి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఆ మొత్తం తన ఇద్దరు పిల్లల చదువు కోసం ఖర్చు చేయమని సలహా ఇస్తే.. పార్టీ కూడా నా బిడ్డతో సమానం సర్ అన్న ఆయన మాటలు మనందరికీ స్ఫూర్తిదాయకం. అమలాపురంలో ఒక ట్యాక్సీ డ్రైవర్, ఉదయం టాక్సీ నడుపుకుంటూ సాయంత్రం సభ్యత్వ నమోదు చేయించేవారు. తెనాలి నియోజకవర్గంలో ఒక టైలర్ తన వృత్తి చేసుకొంటూనే సభ్యత్వాలు చేయించారు. వృద్ధులు కూడా ఇది నా పార్టీ అని సభ్యత్వం తీసుకున్నారు. అలాంటి వారందరికీ భరోసా కల్పించేందుకు జనసేన ఎప్పుడూ అండగా ఉంటుంది.

*** వ్యక్తుల వల్లే వ్యవస్థలు నిలబడవు**

విజయవాడలో మనకు నష్టం జరిగింది. నమ్ముకున్న వ్యక్తి పార్టీని వదిలి వెళ్లిపోయాడు అని కొంత మంది అడిగారు. ఆ నష్టాన్ని భర్తీ చేసేలా నూతన నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్నాము. పార్టీకి వ్యక్తులు ముఖ్యమే. కానీ వ్యక్తుల వల్లే వ్యవస్థ నిలబడదు. నిజాయతీగా నిలబడిన వారికి వ్యవస్థ అండగా నిలుస్తుంది. వ్యక్తిగత స్వార్థాలకుపోయి దూషించే ప్రణాళికలతో ముందుకు వెళ్తే నష్టం వారికే. గత ఐదేళ్లు మూర్ఖపు ప్రభుత్వంపై పోరాటం చేశామంటే అది జన సైనికులు, వీర మహిళల వల్లనే. కేసులు పెట్టినా, బెదిరింపులకు దిగినా ఎవ్వరూ వెనకడుగు వేయలేదు.





*** పార్టీలో అందరికీ గుర్తింపు లభిస్తుంది**

గతంలో ఒక్క సీట్ కూడా లేదు అని ఎంతో మంది మాట్లాడారు. ఇప్పుడు 21 అసెంబ్లీ స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు, ఒక ఎమ్మెల్సీ స్థానంతో పార్టీ బలంగా ఎదిగింది. జనసేన పార్టీ ప్రస్థానం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం బలంగా పోటీ చేయనున్నాం. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఉమ్మడిగా బలంగా కష్టపడి జనసేనకు బలమైన గెలుపు అందించాలి. పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ గుర్తింపు వస్తుంది. నామినేటెడ్ పదవుల కోసం కంగారు పడవద్దు. అందరికీ గుర్తింపు అందేలా చూసే భాధ్యత పార్టీ తీసుకుంటుంది. ఎక్కడ ఎవరు ఎలా పని చేశారన్న వివరాలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దగ్గర ఉంటాయి.

*** ప్రతీ జనసైనికుడికీ భరోసా**


విజయవాడలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవ్వాలి. గతంలో ఎవరైతే మన జనసైనికులు, నాయకులపై దాడులు చేశారో.. ఇబ్బందులు పెట్టారో వారిని వదిలే ప్రసక్తే లేదు, ఖచ్చితంగా వారిపై చర్యలు ఉంటాయి. గతంలో శ్రీకాళహస్తిలో శ్రీ కొట్టే సాయి అనే మన జన సైనికుడిపై పోలీసులు దాడి చేస్తే స్వయంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెళ్లి అండగా నిలబడ్డారు. ప్రతి జన సైనికుడికీ అదే విధమైన భరోసా లభిస్తుంది. పార్టీ మీతో ఉంది అని తెలియచెప్పడానికే ఇక్కడికి వచ్చాము. మీరు ఎంత క్రియాశీలకంగా పని చేస్తే పార్టీ నుంచి అంత మద్దతు ఉంటుంది అని అన్నారు.

*** ఇరువురు క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు బీమా చెక్కులు**

అనంతరం విజయవాడ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకి చెందిన ఇరువురు జనసైనికుల కుటుంబాలకు శ్రీ మనోహర్ గారు రూ. 5 లక్షల బీమా చెక్కులు అందచేశారు. ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందిన శ్రీ బాయన గోపాలం, శ్రీ శీలం మోహనరావుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి చెక్కులు అందించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మండలి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ఐటీ విభాగం చైర్మన్ శ్రీ మిరియాల శ్రీనివాస్, కార్యక్రమాల నిర్వహణ విభాగం చైర్మన్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ అమ్మిశెట్టి వాసు, పార్టీ నాయకులు శ్రీమతి రావి సౌజన్య, శ్రీమతి మల్లెపు విజయలక్ష్మి, శ్రీమతి పోతిరెడ్డి అనిత, శ్రీ అజయ్ వర్మ, శ్రీ కొప్పిరెడ్డి సూర్యనారాయణ మూర్తి, శ్రీ బొలిశెట్టి వంశీకృష్ణ, శ్రీ బాడిత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024




## ప్రజలు జనసేనను నమ్మి ఓటు వేశారు.. వారి ఆకాంక్షలు నెరవేరుద్దాం



*** ఓటు వేసిన ప్రజల నుంచి మాట రాకుండా పని చేద్దాం**
*** పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేద్దాం**
*** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం**
*** తెనాలి నియోజకవర్గం రూపరేఖలు మార్చే విధంగా అభివృద్ధి**
*** గత ప్రభుత్వం ఖజానాని కొల్లగొట్టింది.. అలాంటి తప్పులు పునరావృతం కాకూడదు**
*** కార్యకర్తలకు భరోసా, రక్షణ కల్పించేందుకే క్రియాశీలక సభ్యత్వం**
*** క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలి**
*** తెనాలిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: 'జనసేన పార్టీ ప్రభుత్వంలో ఉండాలన్న బలమైన ఆకాంక్షతో, శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద అచంచల నమ్మకంతో ప్రజలు ఓటు వేశారు. ప్రజల నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. తెనాలి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. అంతా ఆశ్చర్యపోయే రీతిలో తెనాలి రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. పెదరావూరు నుంచి మంగళగిరి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కోసం శ్రీ నారా లోకేశ్ గారితో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకొన్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా ప్రజల దగ్గర మాట రాకుండా పని చేయాలన్నారు. జనసేన నాయకులు అద్భుతంగా పని చేశారు అనిపించుకోవాలన్నారు. నేటి నుంచి ప్రారంభం అయిన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గత ఏడాదికి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. గురువారం సాయంత్రం తెనాలిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు సీనియర్ కార్యకర్తలకు స్వయంగా క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ.. "గత ప్రభుత్వం ప్రతి శాఖని కొల్లగొట్టింది. ప్రభుత్వం ముందు ఎన్నడూ లేని విధంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. చివరికి బడికి వెళ్లే పిల్లలకి కల్పించాల్సిన సౌకర్యాల్లో కూడా దోపిడి చేశారు. గత ఐదేళ్లలో ఒక్క రోడ్డుకి మరమ్మత్తు చేయలేదు. పరిపాలన చేతకాక ప్రజల్ని ఇబ్బందులు పెట్టారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ప్రజలకు గుర్తున్నాయి. మనం రాజకీయ ప్రత్యర్థిని ఉద్దేశపూర్వకంగా విమర్శించవద్దు. అలా అని జనసైనికుల్ని, జనసేన పార్టీ నాయకుల్ని గ్రామ స్థాయిలో కేసులు పెట్టి ఇబ్బందులుపెట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదు. కూటమిగా పోటీ చేయగా జన సైనికులు టీడీపీ, బీజేపీ పోటీ చేసిన చోట అద్భుతంగా మద్దతు ఇచ్చారు. అలాగే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన చోట భారీ మెజారిటీలు వచ్చాయి. తెనాలి చరిత్రలోనే మొట్టమొదటిసారి 50 వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించాం. మనం అధికారంలో ఉన్నామన్న విషయాన్ని గుర్తు పెట్టుకుని జనసైనికులు, పార్టీ నాయకులు ముందుకు వెళ్లాలి. సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన తెచ్చుకుని అమలు ప్రక్రియను పరిశీలించాలి. అర్హులైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూడండి. అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరాలి. ఇప్పటికే ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి వార్డులో డ్రైనేజీలు, కాలువలు మరమ్మత్తులు చేస్తాం. ఏడాది లోపు తెనాలి నియోజకవర్గం మొత్తం సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తాం పార్కులు అభివృద్ధి చేస్తాం. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. అందుకు సంబంధించిన కార్యచరణ సిద్ధం చేశాం. పార్టీ నాయకులంతా గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోండి. విలువలతో కూడిన రాజకీయాలు చేద్దాం. నేను మీకు అండగా నిలబడతా. జనసేన నాయకులు అద్భుతంగా పని చేశారన్న పేరు తేవాలి. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలి. పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేద్దాం.

*** తెనాలి నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యుల సంఖ్య రెట్టింపు కావాలి**

దేశంలో మరే రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు, ఆపత్కాలంలో వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు క్రియాశీలక సభ్యత్వ ప్రక్రియలో బీమా పథకాన్ని చేర్చారు. దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకుని కుటుంబాలు పెద్ద దిక్కు కోల్పోయినప్పుడు రూ. 5 లక్షల బీమా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకునే విధంగా దీన్ని తీర్చిదిద్దారు. గత మూడేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 344 కుటుంబాలను ఆదుకుంటే, అందులో మొదటి చెక్కు దురదృష్టవశాత్తు తెనాలి నియోజకవర్గంలోనే ఇచ్చాము. పార్టీ నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక సభ్యత్వం ఒక భాగం. పార్టీ కోసం అంకితభావంతో పని చేయడానికి అది ఉపయోగపడుతుంది. అందుకే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మంగా తీసుకుని ముందుకు వెళ్లాలి. ఒక లక్ష్యం పెట్టుకుని పని చేయాలి. గత ఏడాది తెనాలి నియోజకవర్గ పరిధిలో 6 వేల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశాం. ఈసారి ఆ సంఖ్య 12 వేలకు చేరాలి. క్రియాశీలక సభ్యత్వం ద్వారా గ్రామ, మండల స్థాయిలో కమిటీల ద్వారా కొత్త నాయకత్వానికి అవకాశం కల్పించవచ్చు. ప్రజలు గుర్తించేలా పని చేద్దాం. నిలబడదాం. కష్టపడదాం. అభివృద్ధిని కొనసాగిద్దామని అన్నారు.



*** క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు బీమా చెక్కులు**

తెనాలి పట్టణం 29వ వార్డుకి చెందిన జనసేన క్రియాశీలక సభ్యులు శ్రీ రాచబత్తుని సూర్య ప్రకాశ రావు ఇటీవల జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. గురువారం క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన భార్య శ్రీమతి స్వరాజ్యలక్ష్మికి రూ. 5 లక్షల బీమా చెక్కును శ్రీ మనోహర్ గారు అందచేశారు. వీరితో పాటు శ్రీ శీలం శ్రీనివాసరావు, శ్రీ కంకణాల వీర మోహనరావులకు మెడి క్లెయిమ్ చెక్కులు అందచేశారు.

## ఉత్సాహంగా మొదలైన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గురువారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వ నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో పార్టీ వాలంటీర్లను ఎంపిక చేశారు. నమోదు కోసం ప్రత్యేక యాప్ ను ఉపయోగిస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు లాంఛనంగా ప్రారంభించారు. 'గతేడాది 6.47 లక్షల మంది క్రియాశీలక సభ్యులు నమోదయ్యారు. ఈ దఫా రెట్టించిన ఉత్సాహంతో సభ్యత్వ నమోదు చేపట్టాలి' అని పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపునిచ్చారు. సభ్యత్వం పొందినవారికి రూ.5 లక్ష ప్రమాద బీమా లభిస్తుందని, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందితే రూ.50 వేల వరకూ మెడి క్లెయిమ్ సదుపాయం వస్తుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ 'కార్యకర్తలకు కష్టం వస్తే అండగా నిలబడే సత్కార్యం క్రియాశీలక సభ్యత్వ నమోదు. 2021 నవంబర్ నుంచి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం చేపడుతున్నాం. ఇప్పటి వరకూ 344 మంది క్రియాశీలక కార్యకర్తలు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందించామ'న్నారు. సభ్యత్వ నమోదును పర్యవేక్షించేందుకు కేంద్ర కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. 9951073038, 9951073097, 7993552354 నెంబర్లతో హెల్ప్ లైన్లు ఉన్నాయి. ఉదయం 9గం. నుంచి రాత్రి 9 గం. వరకూ కాల్ సెంటర్ అందుబాటులో ఉంటుంది.

## తెనాలి పురపాలక సంఘం నుంచి జనసేనలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు



శతఘ్ని న్యూస్: తెనాలి మున్సిపాలిటీ నుంచి వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, కౌన్సిలర్ల కుటుంబ సభ్యులు గురువారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సమక్షంలో చేరారు. 14వ వార్డు కౌన్సిలర్ శ్రీ దాసరి వీరవసంతరావు, 30వ వార్డు కౌన్సిలర్ శ్రీ కె. జైపాల్, 29వ వార్డు కౌన్సిలర్ తండ్రి శ్రీ శ్రీనివాస్ నాయక్, 32వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఎం. సంధ్యారాణి భర్త శ్రీ రాజేష్, 9వ వార్డు కౌన్సిలర్ భర్త శ్రీ వీరిశెట్టి భాస్కర్ వైసీపీని వీడి జనసేనకు వచ్చారు. వీరితోపాటు పలువురు వైసీపీ నాయకులు జనసేనకు వచ్చారు. వీరందరికీ శ్రీ మనోహర్ గారు జనసేన కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024







## క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించిన గెడ్డం బుజ్జి

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, నక్కపల్లి మండలం చినదొడ్డిగోళ్ళు గ్రామంలో జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి ప్రారంభించారు. ఈ నెల 18 వ తేదీ నుంచి 28 జరిగే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సభ్యత్వ ఐడితో పాటు 5 లక్షలు ప్రమాదభీమా కూడా వర్తిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాశ్, జగన్నదొర మండల పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల అధ్యక్షులు పప్పల శివ మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, ఉమా మహేశ్వరరావు, శ్రీను, రాజు, చరణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన అడబాల తాతకాపు




శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, మామిడికుదురు మండలం, లూటుకుర్రు గ్రామంలో గ్రామపంచాయతీ 15 ఫైనాన్స్ నిధులతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సింగనమల మండల కేంద్రంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: సింగనమల, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కార్యక్రమం జూలై 18 నుంచి 28వ తారీకు వరకు జరుగు ప్రోగ్రాంను గురువారం సింగనమల మండల కేంద్రంలో వాలంటీర్లకు సూచనలు ఇచ్చి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని జనసైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ తప్పకుండా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీలో క్రియాశీలకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బిందెల సాయి శంకర్, నాయకులు తోట ప్రవీణ్ కుమార్, గజేంద్ర నాయక్, శ్రీకాంత్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.




## నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించిన ఆల అనిల్



శతఘ్ని న్యూస్: చీరాల, జనసేన పార్టీ చీరాల నియోజకవర్గంలో నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చీరాల పట్టణంలో జనసేన జండా ఆవిష్కరించి అట్టహాసంగా ప్రారంభించిన జనసేన సెంట్రల్ ఆంధ్ర ప్రోగ్రాం కన్వీనర్ మరియు నాల్గవ విడత చీరాల నియోజకవర్గం క్రియాశీలక సభ్యత్వ నమోదు పరిశీలికులు ఆల అనిల్. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్ కె నాయుడు, పసుపులేటి సాయి, బుద్ది శ్రీహర్ష, వినయ్ గౌడ్, గొర్ల రఘురాం, తోట అశోక్ చక్రవర్తి, బాసి పైడియ, ఆలా శ్రీధర్, షేక్ హుసేన్ బాషా, పింజల సంతోష్, సుతక్కి రాకేష్, మామిడల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం పార్టీ చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ రత్నాకర్, జనసేన వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## పుట్టపర్తిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం



శతఘ్ని న్యూస్: పుట్టపర్తి, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పుట్టపర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త అయిన పత్తి చంద్రశేఖర్ మరియు నాయకులు గురువారం ప్రారంభించడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024

# ఏలూరులో క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం

**★ సభ్యత్వం నమోదు చేయించే 57 మంది వాలంటీర్ల జాబితాను విడుదల చేసిన ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు**




శతఘ్ని న్యూస్: ఏలూరులో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉభయగోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ రెడ్డి అప్పలనాయుడు క్రియా శీలక సభ్యత్వం వాలంటీర్లకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ వ్యవహరించారు. అనంతరం క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని రెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుండి 28 వరకు క్రియాశీలక సభ్యత్వం నమోదు కొనసాగుతుందని వెల్లడించారు. ఏలూరులో పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, వాలంటీర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ఇదో సువర్ణ అవకాశంగా మలుచుకోవాలని ఆయన సూచించారు. క్రియాశీలక కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు, అంగవైకల్యం బారిన పడితే 50 వేలు పార్టీ అందజేస్తుందని తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇందుకోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. సభ్యత్వం నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరు క్రియాశీలకంగా వ్యవహరించడం ద్వారా ఏలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఏలూరులో క్రియా శీలక సభ్యత్వం నమోదు చేయించే 57 మంది వాలంటీర్లతో కూడిన ఒక జాబితాను ఆయన విడుదల చేశారు. ఏలూరు నియోజకవర్గంలో ఎవరైనా నమోదు చేయించుకోవాలనుకునే వారు ఈ వాలంటీర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. పార్టీ సభ్యత్వాలు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో చేయించాలని మార్గదర్శకాలు జనసేన వాలంటీర్ల ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ సభ్యత్వం ద్వారా పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవడమే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు నారా శేషు, రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌతమ్ కుమార్

శతఘ్ని న్యూస్: ఉరవకొండ, రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యాలయం నందు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న సభ్యులకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఐదు లక్షల ప్రమాద భీమా, గాయపడిన వారికి 50,000 ఆసుపత్రి ఖర్చులను మంజూరు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గురువారం ఉరవకొండలోని జనసేన పార్టీ స్థానిక కార్యాలయం నందు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త గౌతం కుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించేందుకు రాష్ట్రంలో ఏ పార్టీలో లేని విధంగా ఐదు లక్షల ప్రమాద భీమా అందించే విధంగా నిర్ణయం తీసుకోవడం గొప్ప నిర్ణయం అని తెలిపారు. దీంతోపాటు ప్రమాదంలో గాయపడిన ప్రతి క్రియాశీలక సభ్యులకు వారి ఆసుపత్రి ఖర్చుల కోసం యాభై వేలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కార్యకర్త పార్టీ క్రియాశీలక సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. జూలై 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు క్రియాశీలక సభ్యత నమోదుకు అవకాశం ఉన్నట్లు గుర్తు చేశారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కోసం సంప్రదించాలని కోరారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం ఆధార్ కార్డు పాస్ ఫోటో నామిని ఆధార్ కార్డు తో పాటు రూపాయలు 500 సభ్యత్వంకు చెల్లించాలన్నారు. జనసేన పార్టీ ఉరవకొండ కార్యాలయంకు సంప్రదించవలసిన నెంబరు మణికుమార్ 7780587551 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉరవకొండ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షుడు కేశవ, విడపనకల్ మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్ప మండల అధ్యక్షులు సుదీర్, కుడేరు మండల అధ్యక్షులు నగేష్, మండల కమిటీ నాయకులు దేవేంద్ర, రాజేష్, హరి శంకర్ నాయక్, రమేష్, మల్లేష్ గౌడ్ , మణికుమార్, ధనుంజయ, చిరు, నరేంద్ర, నీలకంఠ, భీమేష్, బోగేష్, రమేష్, బిమేశ్ష్, శివ, శేఖర్ ,వంశీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మనది జనసేన కుటుంబం అని గర్వంగా చెప్పుకుందాం: సిజి రాజశేఖర్

శతఘ్ని న్యూస్: పత్తికొండ, పత్తికొండ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ప్రారంభ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం సమన్వయకర్త సిజి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు బడుగు బలహీనవర్గాల ప్రజల జీవితంలో వెలుగు రావాలి అంటే పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీస్కోండి సమాజ మార్పుకు మీ తొలి అడుగు వేయండి. ఈ మహా యజ్ఞంలో ఇతరులను భాగస్వామ్యం చెయ్యండి. భద్రమైన భవితవ్యం కోసం క్రియాశీలక సభ్యత్వం. మనది జనసేన కుటుంబం అని గర్వంగా చెప్పుకుందాం అని అన్నారు. కొత్తగా క్రియాశీలక సభ్యత్వం పొందడానికి ఈనెల (జూలై) 18 నుండి నుండి ప్రారంభం. కావున నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు నియోజకవర్గ పరిధిలో ఆయా గ్రామాల నుండి సభ్యత్వం నమోదు చేసుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. సభ్యత్వ నమోదు చేసుకుందాము, మార్పుకు పునాది వేద్దాం.. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవితవ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి, నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలని తెలియజేశారు. ముఖ్యంగా మన నియోజకవర్గంలో 53 మందికి సభ్యత్వాలు చేయించడానికి వాలంటీర్లుగా నియమించడం జరిగింది, కావున మీరు గురువారం నుంచి ఈ నెల 28వ తేదీ లోపల ప్రతి ఒక్కరు సభ్యత్వాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నామని, పత్తికొండ నియోజకవర్గంలో మీకు ఏమైనా సందేహాలు ఉంటే పత్తికొండ నియోజకవర్గ సమన్వకర్త సిజి రాజశేఖర్ (9154130010) ని సంప్రదించగలరని తెలిపారు.

★క్రియాశీలక సభ్యత్వం కావాల్సిన డాక్యుమెంట్స్...

**1. ఆధార్ కార్డు 2. మీ ఫోటో 3. మీ నామిని ఆధార్ కార్డు 4. అమౌంట్ రూ.500 కట్టాలి 5. మీ ఫోన్ నంబర్**

18-7-24 నుండి 28-7-24 వరకు మాత్రమే గత సంవత్సరం సభ్యత్వం చేయించుకున్న వారు కూడా రెన్యువల్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు సభ్యత్వాలు ఎలా చేయాలి ప్రతి ఒక్కరికి వివరించి చెప్పడం జరిగింది.



## మృతి చెందిన బాలుని కుటుంబాన్ని ఆదుకోవాలని గిరిజన సంఘాల డిమాండ్

శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట మండలం, మూలబోడ్డవర పంచాయతీ, జిల్లేడులోవా గిరిజన గ్రామంలో ముక్కుపచ్చలారని పసి ప్రాణం మలేరియా జ్వరానికి బలైపోయింది. విష జ్వరాల సీజన్ కావడంతో ప్రతి గిరిజన గ్రామంలోనూ పదుల సంఖ్యలో రోగులు జ్వరంతో బాధపడుతున్నా వైద్యాధికారులు మాత్రం కన్నెత్తి చూడలేదని చెప్పేందుకు నిదర్శనం ఈ బాలుడు చావేనని పలువురు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో ఇదే పంచాయతీలో చిట్టంపాడు గ్రామానికి చెందిన ముగ్గురు మరణించడంతో అప్పటి ప్రతిపక్ష పార్టీ నేత ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంపై అరకు బహిరంగ సభలో దుమ్మెత్తి పోసారు. అప్పటి మరణాలకు నిర్లక్ష్యం వహించిందని ప్రభావించిన వైద్యురాలే నేడు జరిగిన ఈ మరణానికి కారణమని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రాణాలను తుత్రుణప్రాయంగా చూస్తున్న ఇటువంటి వైద్యుల పట్ల గత ప్రభుత్వాన్ని ఆక్షేపించిన ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. గిరిజన గ్రామాలలో రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ స్పందించి మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేయని ఈ అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని పరువులు కోరుచున్నారు.


## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అధికార ప్రతినిధి కీర్తన



శతఘ్ని న్యూస్: తిరుపతి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024




## ప్రమాదభీమా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో గత ఏడాది జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వివిద ప్రమాదాలకు గురైన బాధితులకు తోట మణికంఠ రూ.27,147/-, రచ్చపోతుల నాగ ప్రవీణ్ కు రూ.42,500/- కాసా ఏసురాజుకు రూ.15,077/-కందులపాటి సాయి కి రూ.27375/- రూపాయల ప్రమాద భీమా చెక్కులను గురువారం నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో 18- 07-2024 నుంచి 28-07-2024 వరకు నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు వీరమహిళలకు క్రియాశీలక సభ్యత్వం వారి కుటుంబాలకు ఎంతో క్షేమదాయకమన్నారు. క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులు నాయకులకు కార్యకర్తలకు వీరమహిళలకు రూ.ఐదు లక్షలు ఇన్సూరెన్స్ తో పాటు ఏదైనా ప్రమాదం సంభవిస్తే హాస్పిటల్ ఖర్చులకు రూ.ఏభైవేల రూపాయలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు

శతఘ్ని న్యూస్: నరసాపురం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఏలూరు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సి జెడ్ ఎంపీ) ఖరారు కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు నరసాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు, టూరిజం శాఖ రీజినల్ డైరెక్టర్ వీరాస్వామి నాయుడు, ఆర్డీవో ఎం.అచ్యుత అంబారిష్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సి.ఆర్.జెడ్) నోటిఫికేషన్, 2019 ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సి జెడ్ ఎంపీ) తయారు చేయడం జరిగిందన్నారు. తీరప్రాంతాల్లోని మత్స్యకార సంఘాలు, ఇతర స్థానిక వర్గాలకు జీవనోపాధి భద్రతతో పాటు, తీరప్రాంతాలు, సముద్ర ప్రాంతాల ప్రత్యేక పర్యావరణాన్ని పదిల పరచడం మరియు రక్షించడం, సహజ ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ సూత్రాల ఆధారంగా స్థిరమైన అబివృద్ధిని ప్రోత్సహించడం, ప్రమాదాలు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టం పెరుగుదల అదుపు చేయడం ఈ నోటిఫికేషన్ యొక్క లక్ష్యాలు అన్నారు. డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ ల తయారీ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పర్యావరణ, అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖ వారు చెన్నై నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్ మేనేజ్మెంట్ వారి ద్వారా రూపొందించడం జరిగిందన్నారు. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 1:25000 స్కేల్ లో పశ్చిమ గోదావరి జిల్లా యొక్క డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్లు తయారు చేయడం జరిగిందన్నారు. హై టైడ్ లైన్ నుండి నుండి సముద్రం ముందు భాగంలో 500 మీటర్ల వరకు ఉన్న భూబాగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం యొక్క ఆమోదించబడిన సి.జెడ్. ఎం.పీ నుండి హై టైడ్ లైన్, లో టైడ్ లైన్ మరియు మడ అడువులు, బురద నేలలు, తాబేళ్లు మొదలైన పర్యావరణ సున్నిత ప్రాంతాలు తీసుకోబడ్డాయని వివరించారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కొత్త పరిశ్రమల ఏర్పాటు మరియు ఇప్పటికి ఉన్న పరిశ్రమలు, కార్యకలాపాలు లేదా ప్రక్రియల విస్తరణ సి ఆర్ జెడ్ లోపల నిషేధించబడిన కార్యకలాపాలుగా ఉన్నాయన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజల నుండి స్వీకరించిన సూచనలు సలహాలను ఆడియో, వీడియో ద్వారా ఏపీ ప్రభుత్వం తరపున ఎం ఓ ఇ ఎఫ్ అండ్ సి సి వారి అనుమతి కొరకు నివేదిక పంపడం జరుగుతుందన్నారు. దేశ తీర ప్రాంత పర్యావరణాన్ని పరిరక్షించడానికి తీర ప్రాంతాల మడఅడవుల పరిరక్షణ కీలకమన్నారు. తీరప్రాంతాలు సముద్రం మరియు ప్రాదేశిక మండల మధ్య పరివర్తన ప్రాంతాలు మడ అడవులు మరియు పగడ దిబ్బలుతో సహా పర్యావరణ పరంగా సున్నితమైన ఈ ప్రాంతాలను కాలుష్యం మరియు వాతావరణ మార్పుల ప్రభావం నుండి కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, కొత్త మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులు, మడ అడవుల పర్యావరణ వ్యవస్థకు ముంపుగా పరిగణించ బడుతున్నాయని అన్నారు. ఇది స్థానిక జనాభా జీవనాధారాలపై ప్రభావం చూపుతోందని అన్నారు. మానవ, పారిశ్రామిక కార్యకలాపాలను నియంత్రించడం ద్వారా తీరప్రాంత పర్యావరణ వ్యవస్థను రక్షించే లక్ష్యంతో నియమాలు పొందుపరచబడినవని తెలిపారు. సముద్ర తీర ప్రాంతం కలుషితం కాకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నందున, ప్రజలు సలహాలు, సూచనలు కొరకు ఈ సమావేశమును ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే పేరుపాలెం బీచ్ లో తరచూ జరుగుచున్న ప్రమాదాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. తొలుత నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు సి.జెడ్.ఎం.పీ మ్యాపుల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. నరసాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ పేరుపాలెం బీచ్ టూరిజంగా అభివృద్ధి చేస్తే నరసాపురం నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తీర ప్రాంతం ప్రజలు జీవనాధారం సముద్రం నుండి చేపలు పట్టుకుని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో జీవిస్తుంటారని అన్నారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు శుద్ధి చేయకుండా నేరుగా సముద్రంలో కలియుట వలన మత్స్య సంపద నశించి మత్స్యకారుల జీవనాధారం కోల్పోతున్నారు అన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సి ఆర్ జెడ్ జోన్ 100 మీటర్లు మినహాయింపు ఉండేలా చూడాలని అన్నారు. అలాగే పేరుపాలెం బీచ్ లో తరచూ జరిగే ప్రమాదాలను అరికట్టే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సి.జెడ్.ఎం.పీ అందరికీ ఉపయోగపడుతుందని, పరిశ్రమల ద్వారా వచ్చే విష వాయువులు వ్యర్థ పదార్థాల గోదావరిలోను, కాలువల్లోనూ కలవడం వలన అనేక అనర్థాలు జరుగుచున్నాయని, ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. పరిశ్రమలు ఏమి పెట్టవచ్చు, ఏమి పెట్టకూడదు అనే ఆలోచన కూడా ప్రభుత్వం గమనించాలన్నారు. కాలుష్య నియంత్రించడం లో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. సి ఆర్ జెడ్ కేంద్ర ప్రభుత్వం తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని గుర్తించడం జరిగిందన్నారు. మన తీర ప్రాంతాన్ని మనం కాపాడుకోవాలని ఆయన అన్నారు. విష వాయులు వ్యర్థ పదార్థాల వలన సముద్రం కలుషితమైపోయి మత్స్య సంపద నశించి పోయి మత్స్యకారులు జీవనాధారం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నూరు శాతం అరికట్టాలని అన్నారు. గోదావరి, కాలువలు పొల్యూషన్ కాకుండా నేరుగా వ్యర్థాలు వదలకుండా వాటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు. టూరిజం రీజినల్ డైరెక్టర్ పి.స్వామి నాయుడు మాట్లాడుతూ పేరుపాలెం, కేపీ పాలెం, పిచ్చు లంక తోపాటు కనకదుర్గ బీచ్, మొల్లపర్రు బీచ్, పీఎం లంక బీచ్ వేముల దివి బీచ్ కూడా సి ఆర్ జెడ్ పరిగినలోకి తీసుకోవాలని కోరారు. పలువురు ప్రజా ప్రతినిధులు రైతులు కొబ్బరి తోటలు నష్టపోకుండా సి ఆర్ జెడ్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను, సూచనలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత అంబారీష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, ఏసి జెడ్ ఎంఏ విజయవాడ ఎస్ కె సుభాన్, ఎన్ సి ఎస్ ఇ.ఎం చెన్నై యోగరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ వి ఎస్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు మరియు నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.






## మంత్రి వాసంశెట్టి సుభాష్ కి వినతిపత్రమిచ్చిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం, రామచంద్రపురం శాసన సభ్యులు మరియు లేబర్, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ & ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం నరసాపురం ఎమ్మెల్యే కార్యలయానికి విచ్చేసారు. ఈ సందర్భంగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి నియోజకవర్గంలో పలు సమస్యల గురించి చర్చించి వినతిపత్రం అందించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలాని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024




## శ్రీకాళహస్తిలో వైభవంగా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



శతఘ్నిన్యూస్:శ్రీకాళహస్తి,జనసేన పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రారంభించిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ జూలై 18 నుండి 28 వరకు బాధ్యతగా తీసుకుని కష్టపడి పని చేయాలని సూచించారు. కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి పార్టీ అధిష్టానం వద్ద నేరుగా గుర్తింపు వచ్చే కార్యక్రమంను క్షేత్ర స్థాయి కార్యకర్తలు ఉపయోగించుకోవాలని కోరారు. పార్టీ అధికారంలో ఉండటంతో ఉస్తాహంగా పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు చేసి జిల్లాలోనే అధిక సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి రాజకీయ పార్టీ కార్యకర్తల క్షేమం ఆలోచించి ప్రమాద భీమా 5 లక్షలు, ఏక్సిడెంటల్ భీమా 50 వేలు అందిస్తున్నది జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ సభ్యులు, మండల అధ్యక్షులు, నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి




శతఘ్ని న్యూస్: సాలూరు, హెల్మెట్ ధరించడం వలన కొన్ని ప్రమాదాల జరిగిన ప్రాణహాని నుండి బయట పడవచ్చు అని జూనియర్ సివిల్ జడ్జ్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కే రమేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో సాలూరు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాల మేరకు హెల్మెట్ ధరణ" అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కె.రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం కూడలి, నుంచి కోర్టు వరకు రహదారి ప్రమాద నివారణ వార్షికోత్సవములలో భాగంగా హెల్మెట్ ధారణ అవసరాన్ని తెలియచేస్తూ అవగాహన ర్యాలీ జూనియర్ కళాశాల విద్యార్థులతో నిర్వహించడం జరిగింది అన్నారు. ద్విచక్ర వాహనదారులు రహదారిపై ప్రయాణం చేసినప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలి. వాటి వలన అనుకోనిప్రమాదం జరిగిన యెడల ప్రాణహాని నుంచి బయట పడవచ్చునని తెలియచేసారు. అంతే కాకుండా వాహనదారుల హెల్మెట్ వడకం పై అవగాహన పూర్తిగా తెలియసి అవసరం ఉంది అని న్యాయవాదులు సంఘం అధ్యక్షులు టి.తిరుపతిరావు చెప్పారు. సాలూరు పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ వాసు నాయుడు చేపుతూ కొత్త మోటార్ వెహికల్ చట్టం అమల్లో వచ్చినందున హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహన ప్రయాణం చేసిన ఎడల జరిమానాతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేసే అవకాశం ఉందని సూచించారు. కావున వాహనదారుడు నిర్లక్ష్యంగా ఉండరాదు బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ అవగాహన ర్యాలీలో సీనియర్ న్యాయవాదులు టి.మురళీకృష్ణ, శ్రీనివాసరావు, కోట లక్ష్మణరావు, మధు కోర్టు మరియు పోలీసు సిబ్బంది,




## పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా అవకాశం కల్పించాలి

**మంత్రి సంధ్యారాణికి వినతి పత్రం అందజేసిన సచివాలయం వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీలు**

శతఘ్ని న్యూస్: సాలూరు, సచివాలయం వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీలకు విద్యాశాఖలో పదోన్నతిని కల్పించాలని మంత్రి సంధ్యారాణి కోరారు. గురువారం స్త్రీ శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమం శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ని ఆంధ్రప్రదేశ్ వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థలో వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రటరీలు కంప్యూటర్ పట్టభద్రులని,విద్యా వ్యవస్థకు సంబంధించిన పరీక్ష ద్వారా నియమితులయ్యారని వారిని గుర్తించి తమ మాతృ శాఖ అయినటువంటి విద్యా శాఖలో పదోన్నతిని కల్పించాలని తెలియజేశారు. ప్రమోషన్ విధానాన్ని వర్తింపు చెయ్యాలని విన్నవించుకున్నారు. ఎడ్యుకేషన్ సెక్రటరీలకు ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానం, అధ్యాపకులుగా,సాఫ్ట్వేర్ ఇంజనీర్లగా ఉన్న అనుభవం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోని విద్యాశాఖలో పాఠశాలలు మరియు కాలేజీల్లో జూనియర్ అసిస్టెంట్లుగా లేదా కంప్యూటర్ బోధకులుగా అవకాశం కల్పించే అంశాలు పరిగణలోకి తీసుకోవాలి అన్నారు.విద్యాశాఖకు బదలాయింపు జరిగేలా చూడాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వంలో ఈ విషయపై అనేక మారులు సంబంధిత అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను ఆశ్రయించాము.ఎటువంటి ప్రయోజనం లేకపోగా తమ గోడును వినే నాథుడే లేడని పలు ఇబ్బందులకు గురి అయినట్లు వాపోయారు. ఈ అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు అన్నారు.మంత్రి సానుకూలంగా స్పందించినందుకు వార్డ్ ఎడ్యుకేషన్ సెకరేటరీలు హర్షం వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వార్డు ఎడ్యుకేషన్ సెక్రెటరీస్ సంఘం 09/2023 యొక్క రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్, జిల్లా అధ్యక్షులు సుధీర్, మనోహర్, చిరంజీవి, పవన్ పుణ్యరాజ్, వంశీ, రవికాంత్, సాయి, మురళీ, రాజకుమారి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024





## పురపాలక సంఘం అధికారులు పనితీరుపై మంత్రి మండిపాటు



శతఘ్ని న్యూస్: సాలూరు, ఎన్నికల సమయంలో గిరిశికర గ్రామాలకు ప్రచారానికి వెళ్ళేటప్పుడు గిరిజన గ్రామాల్లో నీటిలభ్యత లేకపోవడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు.వాటిని చూసి చలించిపోయి బాధపడడం జరిగింది అని మంత్రి సంధ్యారాణి అన్నారు. గురువారం గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నివాసం వద్ద విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులు నీటి సమస్యపై పడుతున్న బాధలను గురించి మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో సీఎం దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే యుద్ధ ప్రాతిపదికగా మూడు కోట్లతో 31 గ్రావిటీ స్కీమ్ ని తొందరగా చేయించమని సీఎం ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని తెలిపారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గత ప్రభుత్వం 5 సంవత్సరాలు పిల్లలకు ఎటువంటి సామగ్రి లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు.ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ముందుగా సంక్షేమ హాస్టల్ లో పిల్లలకి పళ్లెం,గ్లాస్, దుప్పటి,రగ్గు,పెట్టె తక్షణమే పిల్లలకి అందించాలని సీఎం ఆదేశాలు జారీ చేయడమైనది అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో గత ప్రభుత్వం 254 కోట్ల అప్పు అప్పజెప్పి వెళ్లడం జరిగింది అని వైకాపా ప్రభుత్వం 9 ఐటిడిఏల పరిధిలో సర్వసభ్య సమావేశాలు జరపకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటగా ఐటీడీఏ సర్వసభ ఏర్పాటు చేయాలని సీఎం అదేశాలు జారీ చేయడం జరిగింది తెలియజేశారు. అంతే కాకుండా సాలూరు మున్సిపల్ అధికారుల పనితీరు పై మంత్రి సంధ్యారాణి ఫైర్. అధికారులూ,మీ పని తీరు మార్చుకోండి.లేకపోతే మీ మీద క్రమ శిక్షణ చర్యలు తప్పవు అని మంత్రి హెచ్చరించారు. అధికారులకి గత ప్రభుత్వం పనితీరే అలవాటయింది. దాన్ని మార్చుకోండి. వైకాపా ప్రభుత్వంలో ఉన్న నిర్లక్ష్యం తెలుగుదేశం ప్రభుత్వంలో చూపిస్తే దానికి తగిన మూల్యాన్ని చెల్లిస్తారని మంత్రి గట్టిగా చెప్పారు. అభివృద్ధి పనులు జరపకపోవడం, నిధులు వెనక్కి వెళ్లిపోవడం, జరుగుతుంది. పనిచేయడం ఇష్టం లేకపోతే ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని అధికారులపై మండిపాటు.

## వరదబాధితులకు సహాయ కార్యక్రమాలలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలంలో ముక్కినవారి చెరువు నిండి దిగువకు చాలా ప్రమాదంగా రోడ్డు మీదకు ప్రవహిస్తున్న పొంగిన వాగులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించడం జరిగింది. వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలెవరు కొండవాగులు కానీ ప్రమాదంగా ఉన్న కాలువలు కానీ దాటావద్దన్ని కోరారు. అధికారులు ప్రమాదలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం వేలేరుపాడు మండలం, మాధవరంలో ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోయిన కారు వివరాలు అధికారుల వద్ద నుండి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రమాద స్థలానికి అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, ఒక్క ప్రాణానికి కూడా హాని జరగడానికి వీలు లేదని, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. వెళ్ళేరుపాడు మండలంలో వాగులో కారు కొట్టుకుపోయిన సంఘటనలో రెస్క్యూటీమ్ మరియు గ్రామస్తులు ఎంతో చాక చక్యంగా శ్రమించి 5 ప్రాణాలు కాపాడిన ప్రతీ ఒక్కరిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభినందించి ధన్యవాదములు తెలిపారు.

## 40 వ డివిజన్ పలకలూరులో జనసేన పార్టీ సభ్యత్వాలు ప్రారంభం



శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 40 వ డివిజన్ పలకలూరులో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను గురువారం జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 40 వ డివిజన్ నాయకులు కార్యకర్తలు వీరమహిళలు యువకులు అందరూ కలిసి సమిష్టిగా పని చేయాలని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసమే మొట్టమొదటిసారిగా జనసేనాని కోణిదెల పవన్ కళ్యాణ్ ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని చేపట్టడం చాలా అభినందనీయం అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ గుంటూరు పట్టణంలోని అన్ని డివిజన్ల కంటే మీరు ఎక్కువ సభ్యత్వాలు చేయాలని కార్యకర్తలనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 40 వ డివిజన్ అధ్యక్షుడు విన్నకోట మల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు అడపాల శివనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కతారి వెంకటగిరి, కార్యదర్శి షేక్ సోలార్ ముత్యం శ్రీనివాసరావు, నాగినేని సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## నీటమునిగిన రోడ్లు మరియు డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే మరియు కూటమి నాయకులు

శతఘ్ని న్యూస్: గోపాలపురం నియోజకవర్గం, దేవరపల్లిలో అధిక వర్షపాతం వలన నీటమునిగిన రోడ్లు మరియు డ్రైనేజీలను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మరియు జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు, ఎండియే కూటమి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జులై 2024




## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన ఇమ్మడి కాశీనాథ్




శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంను జనసేన నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. అలాగే ఈ సమావేశంలో జనసేన నాయకులతో ఎన్డీఏ కూటమి పార్టీలతో సమన్వయం పాటించి ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటి సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు మరియు ఆవుల వెంకట్, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ శైలజ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కంభం గ్రామంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం



శతఘ్ని న్యూస్: గిద్దలూరు, జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు కంభం గ్రామంలోని కాల్వ బాలరంగయ్య ఆఫీస్ నందు క్రియాశీలక సభ్యత్వం సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాలరంగయ్య, మండల అధ్యక్షులు తాడశెట్టి ప్రసాద్, కలగొట్ల అల్యూరయ్యా, సందు నారాయణ, కర్ణ శివ, గుర్రాల రామకృష్ణ, రంగయ్య, నార నారాయణ, వీరణాల గోపాలకృష్ణ, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెండా మోసే కార్యకర్త కుటుంబానికి ఈ దేశంలో భరోసా కల్పించే ఏకైన పార్టీ జనసేన – కోన తాతారావు

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అభిమానంతో అనేక మంది స్వచ్ఛందంగా సభ్యత్వం నమోదు చేసుకోవటానికి వచ్చారు. తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, సభ్యత్వంతో పాటు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనతో 5,00,000 రూపాయల ప్రమాద భీమా మరియు 50,000 వరకు ప్రమాద చికిత్స కొరకు అందించనున్నారని తెలిపారు. కిందటి ఏడాటి 5,50,000 మంది క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారని, ఈ ఏడాది 9,00,000 వరకు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. గాజువాకలో సభ్యత్వం జోరుగా సాగుతుందని, ప్రజలందరూ ఇన్సూరెన్స్ తో కూడిన సభ్యత్వం ను వార్డు పరిధిలో నాయకుల వద్ద తీసుకోగలరని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజకీయ పార్టీలు కూడా జనసేన పార్టీ ఇన్సూరెన్స్ తో కూడిన సభ్యత్వంని ఆదర్శంగా భావించి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలని భావిస్తున్నారని కోన తాతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, రాష్ట్ర ఫైనాన్సియల్ కమిటీ సభ్యులు తిప్పల రమణ రెడ్డి, 64వ వార్డు కార్పోరేటర్, జి.వి.ఎం.సి డెప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద్ రెడ్డి, జనసేన నాయకులు పోల రౌతు వెంకట రమణ, కోన చిన అప్పారావు, ముసరయ్య, లంకల మురళి దేవి, మాక షాలిని, దాసరి జ్యోతి రెడ్డి, రెయ్యి రత్నం, గోపిచంద్, సంద్రాన భాస్కర్, రౌతు గోవింద్, కాద శ్రీను, చైతన్య పాల్గొన్నారు.




## చిన్నారి చాందినికి యాభైవేల ఆర్థికసాయం చేసిన ఎస్.జి.ఎఫ్



శతఘ్ని న్యూస్: కవిటి మండలంలోని పెద్ద బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన చాందినీ అనే చిన్నారికి చిన్న వయస్సులోనే ఎనలేని కష్టాలు కమ్మేశాయి. తన నెలల వయసులోనే కుటుంబ కలహాలతో అమ్మా నాన్న విడాకులు తీసుకోవడంతో ఒంటరిగా తన అమ్మమ్మ దగ్గర పెరుగుతుంది. ఇంతలోనే తన కడుపులో కణితి రూపంలో విధి మరో ఉపద్రవాన్ని సృష్టించింది. ఎందరో డాక్టర్లకు చూపించారు. పరీక్షల కోసం చాలా డబ్బులు ఖర్చు చేశారు. చివరికి ఆ పాపకు ఆపరేషన్ చేసి కణితి తొలగించాలని అందుకు సుమారుగా లక్ష నుంచి లక్షా యాభైవేల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అమ్మమ్మకు అంత స్తోమత లేకపోవడంతో గ్రామ యువత ఎస్.గి.ఎఫ్ దృష్టికి తీసుకురావడంతో ఎస్.జి.ఎఫ్ చాందినీ చికిత్సకోసం దాతల సహాయం అర్ధించడం జరిగింది. దాతల సహకారంతో గురువారం పెద్ద బల్లిపుట్టుగ గ్రామంలో చాందినీ పాప అమ్మమ్మకి రూ.50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. సహాయం చేసిన ప్రతీఒక్కరికీ ఎస్.జి.ఎఫ్ సంస్థ తరపున ధన్యవాదములు తెలిపారు. మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ఈ చిన్నారికి సహాయం అందిస్తారని సంస్థ తరపున కోరడం జరిగింది.

## జనసేన పార్టీ నిర్మాణంలో కార్యకర్తలే పార్టీకి పునాదులు వారి భద్రతే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యం – భైరవ ప్రసాద్





శతఘ్ని న్యూస్: కదిరి, ఏ రాజకీయ పార్టీ మనుగడ సాధించాలి అన్నా కార్యకర్తలే కీలకం. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి చేర్చి పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యడంలో కార్యకర్తల కష్టం మాటల్లో చెప్పలేనిది. ఇటువంటి కార్యకర్తల కోసం దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచన చెయ్యని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు, జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కార్యకర్తలను తమ కుటుంబ సభ్యులుగా భావించి వారి భద్రత కోసం క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం 2021లో ప్రారంభించడం జరిగింది. ఈ క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వం నమోదు ప్రక్రియ ద్వారా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న కార్యకర్తకు ఏదైనా అనుకోని ప్రమాదం వాటిల్లితే ఆ కుటుంబానికి రక్షణ కోసం 500000₹ రూపాయల ప్రమాద భీమా వర్తింపచేసే విధంగా నిర్ణయించడం జరిగింది. ఈ క్రియాశీలక సభ్యత్వానికి మంచి స్పందన ఆదరణ లభిస్తోంది. ఈ నెల 18.07.24 నుంచి 28.07.24 వరకూ 4వ దశ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ మొదలవడం జరిగింది. కావున కదిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్త తప్పకుండా తమ క్రియాశీలక కార్యకర్తగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఇందుకు మీరు ఒక ఫోటో, మీ ఆధార్ కార్డ్, 500₹ రూపాయల సభ్యత్వ రుసుము చెల్లించాలి.ఇంతకు మునుపు సభ్యత్వం నమోదు చేస్తున్న వారు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కదిరి జనసేన పార్టీ తరపున కోరుకుంటున్నామని నియోజకవర్గ ఇంచార్జ్ భైరవప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024




# క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన వరికూటి నాగరాజు






శతఘ్ని న్యూస్: కనిగిరి, క్రియాశీలక 4వ విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి నాగరాజు గురువారం కనిగిరి పార్టీ కార్యలయం నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మదాసు రమేష్, జిల్లా కార్యదర్శి రహిముల్ల, జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్, హెచ్. యం. పాడు మండల నాయకులు ఆకుపాటి వెంకట్రావు, మరియు శ్రీను, మధు, నరేష్, రవీంద్ర, దైవ, ఇమ్రాన్, రాజేష్, వెంగళరావు, వీరాంజి, బ్రహ్మాజీ, నాగూర్ బాషా, ప్రేమ్ కుమార్, గురు ఈశ్వర్, జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరికూటి నాగరాజు




శతఘ్ని న్యూస్: కనిగిరి ఎన్డీఏ కూటమి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరికూటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన తిప్పన దుర్యోధన రెడ్డి




శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా పోరాట యాత్ర ప్రారంభించిన స్ఫూర్తితో గురువారం ముచ్చంద్ర గ్రామంలో 4 వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ఇచ్చాపురం జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి ఆద్వర్యంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు సమక్షంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఇంతకు ముందు విడతల్లో చేసిన సభ్యత్వాలులో బెన్ని గాని పేట కేదార్పురం గ్రామంలో అధిక క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయి అని, అదే విధంగా ఈ 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కూడా యువత, గ్రామస్తులు ప్రతీ ఒక్కరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిప్పన దుర్యోధన రెడ్డి, సాడి శంకర్ రెడ్డి పొన్నగంట గణేష్ కోరారు.

## వినుకొండ తిరణాళ్ళలో పాల్గొన్న కూటమి నాయకులు




శతఘ్ని న్యూస్: వినుకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ సమన్వయకర్త నాగశ్రీను ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా జరిగే తిరణాళ్ళలో ఏర్పాటుచేసిన భారీ విద్యుత్ లైటింగ్ ప్రభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు దర్శి సమన్వయకర్త గరికపాటి వెంకట్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా సంయుక్త కార్యదర్శి చట్టాల త్రినాథ్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు యడ్ల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మమ్మల్ని సతీష్ బాబు, గోపిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్లో క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞం

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈనెల 18వ తారీకు నుండి 28వ తారీకు వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయబడును" ప్రతి జన సైనికుడు, ప్రతి వీరమహిళ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకొని భీమా సదుపాయం పొందవలసిందిగా విజ్ఞప్తి. జనసేన నాయకులు వీర మహిళలు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్, జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ రీజనల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ శ్రీమతి పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుట్టిమద్ది జయరామిరెడ్డి, అంకె ఈశ్వరయ్య, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు గూండా మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపాధనంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు శ్రీమతి. జయమ్మ, ఆవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, రొల్ల భాస్కర్, కమటం వెంకటనారాయణ, హిమామ్ హుస్సేన్, కె.ఎస్.ఎస్ చోటు, దరాజ్ బాషా, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, లాల్ స్వామి, రాజేష్ ఖన్నా, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, కాశీం, ఆకుల ప్రసాద్ మరియు కార్యక్రమాల కమిటీ సభ్యులు ఎస్.కె.యు రమణ, సంతోష్, మధు, వీరమహిళలు శ్రీమతి అనసూయ, శ్రీమతి దాసరి సరిత, శ్రీమతి మంజుల, శ్రీమతి విజయలక్ష్మి నాయకులు వెన్నెల కృష్ణ, చైతన్య కృష్ణ, బండమీదపల్లి గోపాల్, ఎం.వి. శ్రీనివాస్, దంపెట్ల శివ, హిద్దూ, సల్మాన్, రమణ, ప్రసాద్, గోవర్ధన్, విజయ్ రాయల్, చిన్న, నవీన్ కుమార్, నౌషద్ సీనియర్ జనసేన నాయకులు కాయగూర లక్ష్మీపతి, వెన్నెల కృష్ణ, మధుసూదన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## బాధితులకు అండగా నిలిచిన జనసేన



శతఘ్ని న్యూస్: హుస్నాబాద్, చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దుస్స భారతి వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా నిలిచింది. గురువారం వారితో కలిసి చిగురుమామిడి మండల రెవెన్యూ శాఖ అధికారులను కలిసారు. వారి యొక్క భూ సమస్యను పరిష్కరించి, కొత్త పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మరియు చిగురుమామిడి మండల అధ్యక్షుడు గుండా సాయి చంద్, హుస్నాబాద్ మండల ఉపాధ్యక్షుడు కొలుగూరి అనిల్, వెల్పుల మధు, మల్యాల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శుక్రవారం, 19 జూలై 2024







## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని బొలిశెట్టి ఆదేశాలు




శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు విధివిధానాల్లో సంసిద్ధంగా ఉండాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయమైన సందర్భంలో మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందితో ఆయన అత్యవసర సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టం జరిగే వరకు వేచి చూడకుండా ముందుగానే చర్యలు తీసుకునే విధంగా అన్ని శాఖల అధికారులు మూడు రోజులపాటు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. శానిటేషన్ అధికారులతో ఆయన మాట్లాడుతూ నీరు నిలిచిన చోట అడ్డంకిగా ఉన్న ఎటువంటి నిర్మాణాలైనా తొలగించి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఏడిఈతో పాటు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, రెవెన్యూ, ఇరిగేషన్, తదితర అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. ఏలూరు కాలువకు సంబంధించి విజ్జేశ్వరం వద్ద నుండి నీటి విడుదల తగ్గించాలని అధికారులకు ఆయన సూచించారు. 24 గంటలు అధికారులతో పాటు ప్రజా శ్రేయస్సు కోసం తాను అందుబాటులో ఉంటానని నియోజకవర్గ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూసుకునే బాధ్యత తాను తీసుకుంటున్నట్లుగా తెలిపారు. అధికారులు ఎవరైనా సెలవుల్లో ఉంటే వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. ఎర్ర కాలువ పరివాహక ప్రాంతాల్లో రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన తంబళ్ళపల్లి రమాదేవి

శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం, నందిగామ పట్టణంలో గాంధీ సెంటర్లో జనసేన పార్టీ నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ జూలై 18 నుండి 28 వరకు సభ్యత్వం కార్యక్రమం నమోదు ఉంటుందని, జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేల, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమంని తీసుకొచ్చారని ఆమె అన్నారు. ఇప్పటివరకు 18 కోట్లు బీమా పథకం ద్వారా క్రియాశీలక సభ్యులకు అందించాం, 344 కుటుంబాలకు ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున సాయం అందించి అండగా నిలిచింది జనసేన పార్టీ. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 అభ్యర్థులను నమోదు చేయాలని జనసైనికులను రమాదేవి కోరారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో యువతీ యువకులు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తాటి శివకృష్ణ, కొడుకు గంటి రామారావు, తాటి వెంకటకృష్ణ, పురంశెట్టి నాగేంద్ర, చలమల సౌందర్య, జనసైనికులు, వీరామహిళలు, పవన్ ఆర్మీ టీం సభ్యులు పాల్గొన్నారు.




## క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని జనసేన పార్టీలో భాగస్వామ్యులు కండి: తీగల చంద్రశేఖర్ రావు




శతఘ్ని న్యూస్: నెల్లూరు, క్రియాశీలక సభ్యత్వం తీసుకొని ప్రతిఒక్కరూ జనసేనా పార్టీలో భాగస్వామ్యం కావాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు కోరారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు క్రియాశీలక సభ్యత్వం నాల్గవ విడత కార్యక్రమన్ని గురువారం 4 వ వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా తమ కార్యకర్తలు, వారి కుటుంబాల గురించి ఆలోచించిన దాఖలాలు లేవని, అయితే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాత్రం క్రియాశీలక సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రాణహాని కలిగితే ఐదు లక్షలు, గాయపడితే హాస్పటల్ ఖర్చులకు 50 వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. జనసేన పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలకి క్రియాశీలక సభ్యత్వంతో పాటు పార్టీలో భాగస్వాములు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పీఓసీ కె మోహన్ మాట్లాడుతూ ఈ నెల 18వ తారీకు నుంచి 28వ తారీకు వరకు జరిగే సభ్యత్వ కార్యక్రమంలో జనసైనికులు జనసేన నాయకులు వీర మహిళలు ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొవాలని కోరారు. నయోజకవర్గంలోని 50 మంది వాలంటీర్లు పట్టణ, మండలాల్లో క్రియాశీలక సభ్యత్వాలను చేయించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కుందర్తి మోహన్, ఉప్పు సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఫిర్యాదుతో స్పందించి రెవెన్యూ అధికారులు

శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వెనుక ప్రభుత్వ రెవెన్యూ స్థలం అక్రమించుకుంటున్నారని మర్రిపాడు మండల అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి జనసేన పార్టీ తరపున మండల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ, వెంటనే స్పందించి అక్రమించుకుంటున్న స్థలం సర్వే చేసి తగు చర్యలు తీసుకునేలా విన్నపాన్ని స్వీకరించిన ఆర్డీవో, ఎమ్మార్వో, ఆర్ ఐ లకి మండల జనసేన పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గంటా అంజి చిన్నా జనసేన వెంకట్ కళ్యాణ్ స్థానికులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలో చేరిన కంబదూరు వైసిపి సీనియర్ నాయకులు



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు నేతి భీమరాయుడు, మాచిపల్లి నారాయణస్వామి, గూల నరసింహులు, గాజుల రాముస్వామి అనంతపురం జనసేన జిల్లా ఆఫీస్ లో జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరికి జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, జిల్లా ముఖ్య నాయకులు లక్ష్మీపతి, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర అధ్యక్షులు బాబురావు, జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య, కళ్యాణదుర్గం జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ తదితరులు వీరందరికి జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీలోకి కొత్తగా చేరిన కంబదూరు మండల నాయకులందరూ కలిసి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరామని, జనసేన పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి అందరితో కలిసి పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మీడియా ఇంచార్జ్ రాయుడు, కంబదూరు మండల ఉపాధ్యక్షులు వెంకటేశులు, శ్రీనివాసులు, మండల నాయకులు తిప్పేస్వామి, జగదీష్, అనిల్, సుబ్బు, రుహుల్ల, షేక్ తార, ఆనంద్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024







## ఆగంతకుల దాడిలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, బొబ్బిలిలంక గ్రామానికి చెందిన కటికిదళ ఇశ్రాల్ ని కొంతమంది దుండగులు అన్యాయంగా వారిపై దాడి చేసి బ్లేడ్ లతో గాయపరిచారు. అని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి హుటాహుటిన బయలుదేరి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న బాధితుడుని పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలానే ఈ సంఘటకు కారకులైన వారిని శిక్షించే వరకు వదిలిపెట్టమని బాధితుడు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగలా ప్రారంభమైన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం

శతఘ్ని న్యూస్: రైల్వే కోడూరు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గురువారం అత్యద్భుతంగా పండుగ వాతావరణంలో రైల్వేకోడూరు నియోజకవర్గ సభత్వం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేతులమీదుగా ప్రారంభమైనది ముందుగా గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఆక్సిడెంట్ గు గురైన ముగ్గురు లబ్ధిదారులకు 30000 రూపాయల చొప్పున చెక్కులు పంపిణి చేసారు. తరువాత రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర చేతుల మీదుగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మొదటి సభ్యత్వాన్ని జనసైనికుల కరతాళ ధ్వనుల మధ్య మొదటి సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి గొప్ప అవకాశాన్ని కలిపించిన పవన్ కళ్యాణ్ కి ఎప్పటికి రుణపడి ఉంటానని, నిజాయితీతో కూడిన రాజకీయ పార్టీ జనసేనపార్టీ అని ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు రైల్వేకోడూరులో ఇప్పటివరకు వచ్చాయని, ఈ సారికుడా రికార్డు స్థాయిలో చేసేటట్లు అందరూ కృషి చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోగినేనిమణి, పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్, సర్పంచ్ సంయుక్త, మాదాసు నరసింహ సింగిరి శివమ్మ, వరికూటి నాగరాజు, గోబ్బురిహరి, పసుపులేటి వెంకట రమణ, గంధం శెట్టి దినకర్ బాబు, మన్మధ, కనుపర్తి శంకరయ్య, కంబాల సురేష్, రాగిపాటి విజయ్, కొండేటి రమణ, బీదం నవీన్, కొక్కంటి మహేష్, కటికం నాగేంద్ర, మావిళ్ల సురేంద్ర, ధనుంజయ, మధు, మల్లికొమ్మ మనోహర్, వెంకటేష్, ఎన్నారై శివశంకర్ మరియు 5మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నియోజకవర్గం ఏదైనా ప్రజల శ్రేయస్సు, భవితే ముఖ్యం

శతఘ్ని న్యూస్: పోలవరం, భారీగా కురుస్తున్న వర్షాలు కారణంగా వెళ్ళేరుపాడు మండలంకు బోరర్ తెలంగాణ అశ్వారావుపేట నియోజకవర్గం బోర్డర్ సమీపంలో గల నారాయపురం శ్రీశ్రీ కట్టమైసమ్మ గుడి సమీపంలో చెరువు వద్ద సుమారు 30 మంది ప్రజలు చిక్కుకున్నారని తెలుసుకొని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి వెంటనే హెలికాప్టర్ తెప్పించి వారిని కాపాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ ఆపరేషన్ లో భాగస్యమైన ప్రతీ అధికారికి, నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.



## చీపురుపల్లిలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రారంభం



శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం, జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ విసినిగిరి శ్రీనివాసరావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనసైనికులు, వీర మహిళలు మరీ ముఖ్యంగా జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్లు గురువారం నుండి జనసేన పార్టీ నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం వాలంటీర్స్ ప్రతి ఒక్కరికి లింకులు పంపించడం జరిగింది. కావున ప్రతి ఒక్క వాలంటీర్ కూడా అధిక సంఖ్యలో ప్రతి గ్రామంలో ప్రతి వార్డు నుంచి కూడా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసే అత్యధిక సంఖ్యలో చీపురుపల్లి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి మనందరం కూడా అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు, ఆదేశాల మేరకు మన పార్టీ బలోపేతం చేసే దిశగా ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారీ సంఖ్యలో చేయవలసిందిగా మిమ్మల్ని అందరిని కోరుకుంటూ అందరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

## సగర్వంగా జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకోండి: గునుకుల కిషోర్




శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం, గోమతి నగర్ నందు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నాలుగో విడుదల కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గునుకుల కిషోర్ క్రియశీలక సభ్యత్వం స్టార్ట్ చేసిన మొదట్లో గుండెలపై జనసేన పార్టీ ఐడి కార్డు వేసుకోవడం ఎంత గర్వంగా భావించామో ఈరోజు పార్టీ గెలిచిన తర్వాత క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయడానికి అంతే గర్వంగా భావిస్తున్నాం. నూటికి నూరు శాతం గెలిచిన తర్వాత అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అప్పజెప్పిన బాధ్యతను జనసేన నాయకులు, వీర మహిళలు జనసైనికులు బాధ్యతగా,ముందుకు తీసుకుపోండి. గడిచిన సంవత్సర కాలంలో జనసేన పార్టీకి వచ్చిన ఆదరాభిమానాలు మరువలేనివి. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఎప్పుడెప్పుడు అని అడిగిన ప్రతి ఒక్కరిని సభ్యత్వంలో కలుపుకుంటూ అత్యధిక జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులను చేయండి. జాతీయ మీడియా ప్రతినిధి నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 9500ఉన్న సభ్యత్వాన్ని 50 వేలు దాకా తీసుకెళ్లేందుకు మేమంతా కృషి చేస్తాం. క్రియాశీలక ప్రారంభించినప్పటి నుండి నుంచి దాదాపు 344 మందికి ఐదు లక్షలొప్పున చొప్పున 18 కోట్లు ప్రమాద బీమా ఇప్పటివరకూ అందించడం జరిగింది. ఇంకా 90 మందికి ఇవ్వవలసి ఉంది. ఈనెల 18 నుంచి 28 దాకా ప్రతిష్టాత్మకంగా ఒక మహాయజ్ఞంలాగా ఈ క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేయండి. ఈ సభ్యత్వానికి ఒక ఫోటో, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు మరియు నామినీ ఆధార్ కార్డు,వాలంటీర్ల కు అందిస్తే ఐడి కార్డుతో పాటు క్రియాశీలక సభ్యత్వ కిట్ జిల్లా కార్యాలయంలో అందజేయబడుతుంది. ఈ సభ్యత్వం తీసుకున్న వారికి జనసేన మద్దతు దారులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హాస్పిటలైజేషన్ 50 వేల రూపాయలు అలాగే ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ లభించడమే కాకుండా జనసేన పార్టీ కమిటీలలో ప్రిఫరెన్స్ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యాలయ ఇన్చార్జి జమీర్, జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, శ్రీరామ్, కృష్ణారెడ్డి, రవి, నాగరత్నం యాదవ్, శ్రీపతి రాము, శేఖర్ రెడ్డి ఇతర సిటీ కోర్ పార్టీ కమిటీ, కోర్ కమిటీ సభ్యులు మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024




## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రేపల్లెలో ఘనంగా ప్రారంభించిన గాదె




శతఘ్ని న్యూస్: రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ రేపల్లె జనసేనపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై రేపల్లె జనసేనపార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రేపల్లె టౌన్ లో క్రియా వాలంటీర్స్ సమక్షంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. క్రియా వాలంటీర్స్ గతంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని అభినందించారు. క్రియా వాలంటీర్స్ పార్టీకి వెన్నెముక లాంటి వారని కొనియాడారు. జనసేనపార్టీ సభ్యత్వం తీసుకునేవారికి వచ్చే ఇన్సూరెన్స్ సౌలభ్యాన్ని వివరించారు. నియోజకవర్గం గురించి మాట్లాడుతూ. పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ త్వరలోనే చేపడతారని తెలిపారు. రేపల్లె ప్రింట్ మీడియా సోదరులకు పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ప్రతి ఒక్కరికీ ఇన్సూరెన్స్ పాలసీని చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ క్రియా వాలంటీర్స్, రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, రూరల్ మండల అధ్యక్షులు జానకయ్య మరియు పట్టణ, రూరల్ మండలం నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గజపతినగరంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన మర్రాపు సురేష్



శతఘ్ని న్యూస్: గజపతినగరం, జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు ఈనెల 18వ తేదినుంచి ప్రారంభమైన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గ ఇంచార్జి మర్రాపు సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీకి నిరంతరం అండగా ఉండి పార్టీ అభివృద్ధిని ఆకాంక్షించే వారికి అండగా ఉండాలనే గొప్ప ఆలోచనతో క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగిందని, ఇప్పటికే ఈ కార్యక్రమం 3డు విడతలు పూర్తి చేసుకుని 4వ విడత ప్రారంభం కానుందని మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమం కాబట్టి సభ్యత్వ వాలంటీర్లు మన పార్టీ సానుభూతిపరులకు సభ్యత్వం వల్ల చేకూరే 5లక్షల జీవిత భీమా మరియు 50 వేల ప్రమాద భీమా గురించి వివరించి సభ్యత్వ నమోదులో మన జిల్లాని మొదటి స్థానంలో మన నియోజకవర్గం ఉండే విధంగా చూసి పార్టీ మరింత బలోపేతం కోసం కృషి చేసి ఈసారి పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా 10 లక్షల సభ్యత్వ నమోదులు పైగా చేయాలని, దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ తరహా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కలిగి పండు, అనిల్ బెజవాడ, కోసురు జన్నీ, శ్రీను, మహేష్, ధనుంజయ్, అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలి: తోట ఓబులేసు



శతఘ్నిన్యూస్:సింగనమల,జూలై18నుంచి28వరకునాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున కొత్త సభ్యత్వం కావాలనుకునే వారు మరియు క్రియాశీల సభ్యత్వ రెన్యువల్ కొరకు సంప్రదించి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని, జనసేన నాయకులు, జనసైనికులకు, వీర మహిళలకు మరియు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన “5 లక్షల రూపాయల జీవిత భీమా” మరియు “50 వేల రూపాయల ప్రమాద భీమా”తో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం. ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాం. జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం కావలసినవి.

1) ఆధార్ కార్డ్.
2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటో.
3) నామీని ఆధార్.
4) నగదు 500/– రూపాయలు.
5) పర్మినెంట్ ఫోన్ నెంబర్.

నేడు మనం కట్టే 500 రూపాయలు రేపు మన కుటుంబానికి 5లక్షల రూపాయలు భద్రత ఇస్తుందని జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేష్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని సభ్యత్వం చేసుకుని కుటుంబానికి భద్రత కల్పించుకోవాలని తెలియజేసారు.

## నరసన్నపేటలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

శతఘ్ని న్యూస్: నరసన్నపేట నియోజకవర్గం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నరసన్నపేట నియోజకవర్గ జనసేన నాయకులు బలగ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు మహాయజ్ఞం కార్యక్రమం గురువారం నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఒక పండగ వాతావరణంలో గంటలకు నరసన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి యోగహరి, వీర మహిళ లావేటి బొజ్జమ్మా మరియు జనసేన క్రియాశీల వాలంటీర్లు పాల్గొన్నారు.




## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: కామిశెట్టి రమేష్



శతఘ్ని న్యూస్: గురజాల, రాష్ట్రంలో ఉన్న జనసేన కార్యకర్తల క్షేమం కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంచి మనసుతో ఏర్పాటు చేసినటువంటి క్రియాశీల సభ్యత నమోదు కార్యక్రమాన్ని పిడుగురాళ్ల మండల జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు, అభిమానులు, అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం 10 రోజులు వరకు కొనసాగుతుందని తెలియజేశారు.

## అందరూ సభ్యత్వం తీసుకోవాలి



శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలంలోని అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వాలు గురించి, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు తాళ్లూరి పవన్ జనసేన పార్టీ జనసైనికులు, వీర మహిళలు, అలాగే నాయకులు, ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవాలి ప్రతి ఒక్కరు మరియు తప్పకుండా తమ యొక్క క్రియాశీలక సభ్యత రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. ఈ క్రియాశీల సభ్యత్వం రూపాయలు 500తో తీసుకోవడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే మెడికల్ పరంగా 50,000 ఇస్తారు. అలాగే మనిషి మరణిస్తే ఐదు లక్షల ప్రమాద భీమా ఇస్తారు. కావున ఈ క్రియాశీల సభ్యత్వం అందరూ తీసుకోవాల్సిందిగా సూచించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024






## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన బండారు శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: కొత్తపేట, గురువారం నుండి ప్రారంభమైన జనసేన పార్టీ సభ్యత్వం నమోదులు కార్యక్రమాన్ని వాడపాలెం కార్యాలయం నందు కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. గత సంవత్సరం కొత్తపేట నియోజకవర్గంలో 13వేలు పైచిలుకు సభ్యత్వాలు నమోదుకాగా ఈ సంవత్సరం రెట్టింపు సభ్యత్వాలు నమోదు చేయించడానికి క్రియా వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారు అని తెలియజేసారు.

## క్రియాశీలక సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలని తాటికొండ ప్రవీణ్ పిలుపు




శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట, ములకలపల్లి మండలంలో క్రియాశీలక సభ్యత్వం గురించి ములకలపల్లి మండల జనసేన అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గం జనసైనికులు పార్టీ సానుభూతిపరులు అభిమానులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతి జనసైనికుడి కుటుంబానికి భరోసా కల్పించాలని దృఢ సంకల్పంతో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకురావడం జరిగింది. గత మూడు దశాలుగా ఈ కార్యక్రమంలో ఎంతోమంది జనసైనికుల కుటుంబాలు లబ్ధి పొందెల విషయం అందరికీ తెలిసింది కావున ఈనెల 18 నుండి 28 వరకు జరిగే నాలుగవ దశ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. 500 తో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాదం జరిగి గాయపడిన వారికి రూ 50వేల వరకు ప్రమాద భీమా వర్తిస్తుంది మరియు ప్రమాదశాత్తు మరణించిన జనసైనికుల కుటుంబానికి 50000 లక్షల రూపాయల ప్రమాద బీమా వస్తుంది. క్రియాశీలక సభ్యత్వం అశ్వరావుపేట నియోజకవర్గంలోని జనసైనికులు, పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు ప్రతి ఒక్కరూ ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నానని తెలిపారు.

## క్రియాశీలక సభ్యత్వం నమోదు విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బంగురు రామదాసు




శతఘ్ని న్యూస్: అరకు, జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా సంయుక్త కార్యదర్శి బంగురు రామదాసు పిలుపునిచ్చారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకొనటానికి అరకు నియోజకవర్గంలో ఉన్న ప్రతీ ఒక్కరు కూడ ముందుకు రావాలి మీరు మీ జనసేన పార్టీ మండల అధ్యక్షుడిని గాని మీ మండలంలో ఉన్న జనసేనలో క్రియాశీల వాలంటీరుని గాని మీరు సంప్రదించి చేయించుకోగలరని మనస్ఫూర్తిగా కోరుచున్నానని తెలిపారు.




## ప్రతి ఒక్కరూ క్రియాశ్రీలక సభ్యులుగా చేరండి: డా.వంపూరు గంగులయ్య

శతఘ్ని న్యూస్: పాడేరు, జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య సమక్షంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు కిట్లంగి పద్మ, ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, అధికార ప్రతినిధి బొనుకుల, దివ్యలత, క్రియాశ్రీలక వాలంటీర్లు సీసాల భూపాల్, సీ.హెచ్ అనిల్ కుమార్, మజ్జి నగేష్, దేవేంద్ర ప్రసాద్, మాదెల నగేష్, మజ్జి సంతోష్, కె.చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రియాశ్రీలక సభ్యులుగా చేరండి మీ కుటుంబానికి ఆర్థిక భరోసాని కల్పించండి. జనసేన పార్టీ క్రియాశ్రీలక సభ్యుడుగా గౌరవం పొందండి జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు దగ్గరకు తీసుకు వెళ్దాం. భవిష్యత్తు తరాలకు బాసటగా నిలుద్దాం అని తెలిపారు.




## వైసీపీ పాలనలో పేదల సొంతింటికలకు గ్రహణం: పెంటేల బాలాజి




శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, జగనన్న కాలనీ పేరిత ప్రతి దశలోనూ అంతులేని అవినీతి చోటు చేసుకుందని, పేదల కోసం కాలనీలు కావు ఊళ్లే నిర్మాణం చేస్తామని ప్రకటించిన వైసీపీ నాయకులు పేదల పేరు చెప్పి జేబులు నింపుకున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో దొంగలు పడ్డారని, లక్షలాది ఇళ్లు నిర్మాణాలు పూర్తికాకపోయినా, పేదలు గృహప్రవేశాలు చేయకపోయినా 'ఇంటి' దొంగలు దోచుకున్నారని వెల్లడించారు. నిర్మాణ సామగ్రి కొనుగోలు, సరఫరాలో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. జగనన్న కాలనీల స్థలాల కొనుగోలు, చదును పేరిట కోట్లు సొమ్ము చేసుకున్నారని, పేదల ఇళ్ల పేరుతో నేతలు, అధికారులు దోచుకోగా.. లక్షలాది మంది లబ్ధిదారులకు ఇంకా సొంతింటి కల నెరవేరనే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలన కాలంలో పేదల సొంతింటికలకు గ్రహణం పట్టిందని ఆరోపించారు.

★ అస్మదీయులకు దోచిపెట్టారు

జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ప్రభుత్వం పార్టీలోని కొంతమంది పెద్దలకు దోచిపెట్టేందుకే పథక రచన చేశారని బాలాజి విమర్శించారు. 'నవరత్నాలు – పేదలకు ఇళ్ల నిర్మాణాలు' పథకంలో ఇంటి నిర్మాణానికి మూడు ఆప్షన్లు ఇచ్చారని. తొలి ఆప్షన్ కింద లబ్ధిదారులకు ప్రభుత్వమే సామగ్రిని సరఫరా చేస్తుందని, కూలి ఖర్చును లబ్ధిదారు భరించాలి. రెండో ఆప్షన్ కింద సామగ్రిని లబ్ధిదారులే తెచ్చుకుని ఇల్లు కట్టుకోవాలని, ఆ మాత్రం స్తోమత కూడా లేనివారికి మూడో ఆప్షన్ కింద ప్రభుత్వమే కాంట్రాక్టర్లతో ఇల్లు కట్టించి ఇస్తుందని నాడు సీఎం జగన్ ఘనంగా ప్రకటించారని గుర్తు చేశారు. ఈ మూడో ఆప్షన్ వైసీపీ నేతలకు కాసులు కురిపించిందని వివరించారు. ఇళ్ల నిర్మాణ స్థాయిని బట్టి ప్రభుత్వం లబ్ధిదారుల కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాల్సి ఉండగా ఇళ్ల నిర్మాణం పూర్తి కాకుండానే నిబంధనలు అతిక్రమించి, నిధులు విడుదల చేసేసిందని, కాంట్రాక్టర్ల ముసుగులో వైసీపీ పెద్దలకే లబ్ధి చేకూరిందని వెల్లడించారు. ఇలా కోట్ల రూపాయాల అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీల పేరుతో ప్రతి దశలోనూ జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ నిర్వహించాలని, బాధ్యులైన వారి నుంచి ప్రజాధనాన్ని వెనుక్కు రప్పించాలని బాలాజి కోరారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 19 జూలై 2024






## వరికూటిని సత్కరించిన గరికపాటి

శతఘ్ని న్యూస్: దర్శి, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దర్శి జనసేన పార్టీ కార్యాలయమందు దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ ఆహ్వానం మేరకు విచ్చేసిన కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరికూటి నాగరాజుని శాలువాతో సత్కరించడం జరిగింది. ఆ తర్వాత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి పూర్తిస్థాయిలో నాయకులకు మరియు కార్యకర్తలకు తెలియజేసి దర్శి నియోజకవర్గం గురించి రాష్ట్ర స్థాయిలో తెలిసే విధంగా సభ్యత్వాల భారీగా జరగాలిని వెంకట్ పార్టీ శ్రేణులను కోరారు. ముండ్లమూరు మండలం ఈదర గ్రామంలో ప్రమాదవశాత్తూ గాయపడిన తోట సుబ్బారావు అనే వ్యక్తికి దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ మరియు కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరికూటి నాగరాజు ప్రమాదభీమా చెక్కును అందజేసి మీకు అండగా జనసేన పార్టీ ఉంటుందని భరోసానిచ్చారు. ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన జనసేన పార్టీ ప్రముఖ కార్యాకర్త షేక్ ఇర్షాద్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేసి, ఇర్షాద్ సతీమణికి ప్రభుత్వ రంగంలో ఉద్యోగం వచ్చే విధంగా చూస్తానని గరికపాటి వెంకట్ హామి ఇచ్చారు.

## మంగళగిరిలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞం




శతఘ్ని న్యూస్: మంగళగిరి, జూలై 18 నుంచి 28 వరకు జరుగు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆఫీస్ లో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మొదటగా చిల్లపల్లి శ్రీనివాసరావు తన సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోవటం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు బలం చేకూర్చేలా, ప్రతి కార్యకర్తకు అండగా ఉండేలా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది అని, ఆ దిశగా ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యకర్త, ప్రతి వీరమహిళ అందరూ సభ్యత్వ నమోదు చేయించుకునేలా కృషి చెయ్యాలని కోరటం జరిగింది. అదే విధంగా జనసేన పార్టీ అఖండ విజయం అనంతరం ప్రతి ఒక్కరూ జనసేన పార్టీలోకి చేరటానికి ఉత్సాహం చూపిస్తున్నారని, అతి త్వరలో జనసేన పార్టీ అతి పెద్ద క్రియాశీలక సభ్యులు గల పార్టీగా అవతరించబోతుంది అని తెలియచెప్పటం జరిగింది.

## మంత్రి నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన గరికపాటి వెంకట్

శతఘ్ని న్యూస్: విజయవాడలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ను దర్శి జనసేన ఇంచార్జి గరికపాటి వెంకట్ గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక విషయాలను చర్చించారు. మనోహర్ మాట్లాడుతూ త్వరలో దర్శి వస్తానని తెలిపారని వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో గరికపాటి వెంకట్ తో పలువురు నాయకులు పాల్గొన్నారు.






### క్రియాశీలక సభ్యత్వ (ఉమ్మడి తూర్పు గోదావరి) వాలంటీర్ కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్

| | | |
|---|---|---|
| Busala Manibabu | 9177430225 | Tuni |
| Satyamsetty SomaRaju (Rajesh) | 9652125210 | Prathipadu |
| Gundra Durga Vara Prasad | 9000273028 | Pitapuram |
| Challa Sasikanth | 8143198700 | Pitapuram |
| Gandi Yarish Kumar | 9848555480 | Kakinada Rural |
| Gollapalli Chandra Sekhar | 9650111768 | Kakinada Rural |
| Koppisetti Rohith | 7659825182 | Peddapuram |
| Pepakayala Raajeev | 9949901060 | Anaparthi |
| Galidevara Thamesh | 9848909039 | Kakinada City |
| Achuluri Vara Prasad | 9989135385 | Kakinada City |
| Guggilapu Vivek | 9885222526 | Kakinada City |
| Palla Chakradhar | 7842305870 | Ramachandrapuram |
| Nandikolla Satya Prakash | 9542547666 | Mummidivaram |
| Palacholla Venu Gopala Krishna | 9618724567 | Amalapuram |
| Sunkara Venkatesh | 9985118532 | Amalapuram |
| Yenumula LakshmanaRao | 9866344089 | Razole |
| Satya sai sivakumar M | 9490504676 | P. Gannavaram |
| Pennamreddy Nagababu | 9242741055 | P. Gannavaram |
| Siva Sankar Varaprasad | 9618033444 | Kothapeta |
| Saladi Prasanna Kumar | 9985169167 | Mandapeta |
| Pindi Suresh | 6586060527 | Rajanagaram |
| Rama Krishna Venta pati | 8688618813 | Rajanagaram |
| Rama Krishna Venta pati | 8688618813 | Rajahmundry City |
| Yellisetti Lokesh Sai Raj | 8309690706 | Rajahmundry Rural |
| Arine Rajesh | 8099170659 | Jaggampeta |
| Dwarapureddy DurgaRao | 8500795699 | Rampachodavaram |

జులై 18 నుండి 28 వరకు జరగనున్న 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జనసైనికుడు, వీర మహిళ భాద్యతగా పాల్గొనండి, కొత్త సభ్యత్వ నమోదు తో పాటు, సభ్యత్వ రెన్యువల్ కార్యక్రమం జరిగేలా, ప్రతి జనసైనికుడి కుటుంబానికి రక్షణ కల్పించాలనే @JanaSenaParty అధినేత శ్రీ @PawanKalyan గారి ఆలోచనను అమలు చేయాల్సిందిగా కోరుతున్నాము.